ప్రజాశక్తి
మంగళవారం 10 జూన్ 2025
5
విజయనగరం

నేడు రాష్ట్రస్థాయి యోగాంధ్ర కార్యక్రమం

ప్రజాశక్తి- శృంగవరపుకోట

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా గత నెల 21 నుంచి ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసింది యోగావల్ల కలిగే ప్రయోజనాలకు పెద్ద ఎత్తున ప్రచారం చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఈనెల 10వ తేదీన ఎస్.కోట మండలం కండేపల్లి వద్దగల దివ్యమృతం ఆశ్రమంలో సుమారు 5వేల మంది ఉపాధివేతన దారులతో యోగా ప్రదర్శన జరగనుంది. ముషిడిపల్లి గ్రామ పరిధిలోని సాయినగర్ వద్ద దీనికి అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం 6.30 ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ సోమవారం సాయంత్రం పరిశీలించారు.

విద్యార్థులకు అవార్డులు అందజేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత;

విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విద్యార్థులకు నడవడిక ముఖ్యం

- మట్టిలో మాణిక్యాలకు ప్రోత్సాహం
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనిత
- టెన్త్, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 158 మందికి షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

చదువు, కుటుంబం, కెరీర్ తో పాటు విద్యార్థులకు మంచి నడవడిక కూడా ముఖ్యమని రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పిల్లలు కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని, పిల్లలు విజయం వెనుక తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుందని , తల్లి దండ్రులే పిల్లలకు మంచి స్నేహితులని ఆమె తెలిపారు. విజయనగరం వై-జంక్షన్ వద్ద ఎస్.కన్వెన్షన్‌లో జరిగిన షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో హోం మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు చదువే భవిష్యత్తు, పెట్టుబడియని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే మార్గంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. విద్యార్థుల ప్రయాణంలో అనేకమంది కలుస్తారని, కొంత మంది కొన్ని రకాలుగా ప్రభావితం చేస్తారని, పిల్లలు జాగ్రత్త వహించి మంచిని గ్రహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, అటువంటి వారిని ప్రోత్సహించడానికే ఈ అవార్డులను, నగదును అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ 2047తో రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని, రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 158 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ 20వేలు చొప్పున చెక్కును, ప్రశంసా పత్రాన్ని, మెడల్ ను బహుకరించారు. ఇందులో 106 మంది బాలికలు , 52 మంది బాలురు ఉన్నారు. 93 మంది ప్రభుత్వ సంస్థల నుండి కాగా 65 మంది ప్రైవేటు సంస్థల నుండి ఎంపికయ్యారు. కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ పిల్లలంతా జీవితాంతం షైనింగ్ స్టార్స్‌గా నిలవాలని ఆకాంక్షించారు. వారు చదువుకున్న గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని, తద్వారా వారి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, విజయ నగరం ఎమ్మెల్యే పి. అదితి గజపతి రాజు మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు క్రీడలు, కల్చరల్ లో కూడా రాణించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలసి మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్ కలసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, డిఇఒ మాణిక్యంనాయుడు, డివిఇఒ తవిటినాయుడు, ఎస్-ఎస్ఎ పిఒ రామారావు, డిఆర్‌డిఎ పీడీ కల్యాణ చక్రవర్తి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ఉధృత పోరాటాలు

- లౌకిక వాదం పెంపునకు కృషి చేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సుబ్బరావమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

దేశంలో పెరుగుతున్న ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కె.సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. సిపిఎంజిల్లా విస్తృత సమావేశం సోమవారం కెఎల్‌పురంలోని ఎన్‌పిఆర్ భవన్‌లో ఆ పార్టీ నాయకులు రెడ్డి శంకర్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం, హక్కులను కాపాడుకునేందుకు ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద, ఫాసిస్టు విధానాలు మరింత వేగంగా అమలు చేస్తోందన్నారు. రాజ్యాంగహక్కులను కాలరాస్తోందన్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో కార్మిక హక్కులను మోడీప్రభుత్వం రద్దు చేస్తుందన్నారు. క్రిమినల్ చట్టాలను మార్పులు చేసి ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేస్తున్నారన్నారు. వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని మార్పు చేసి ఆ ఆస్తులను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈనేపథ్యంలో పోరాటాలను ఉధృతం చేసి ప్రజా పునాదిని పెంచుకోవాల్సిన కర్తవ్యం ఉందన్నారు. ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. ప్రజల మధ్య మతం రంగు పులిమి ప్రజలను ముక్కలు చేసే విధంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గిట్టుబాటు ధర గురించి, నిరుద్యోగ సమస్య గురించి, మహిళలు గురించి పట్టించుకునే పరిస్తితి లేదన్నారు. మహిళలకు పని ప్రదేశాల్లో సీసీ కెమెరాలు పెట్టి పని గంటలు పెంచుతున్నారని అన్నారు. రాష్ట్ర లోనూ అదే పరిస్థితి ఉందని తెలిపారు. పెరుగుతున్న అసంతృప్తిని మర్చల్డానికి ప్రజల్లో మతం పేరుతో, కుంభమేళా వంటి యాత్రలు పేరుతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో పోరాటాల రూపం మార్చుకొని మరింత ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ పార్టీ శ్రేణులకు రాబోయే కాలంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. సమావేశంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పిజిఆర్‌ఎస్‌కు 153 వినతులు

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 153 వినతులు వచ్చాయి. ఎప్పటిలాగే ఈ వారం కూడా రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలే ఎక్కువగా అందాయి. జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్‌తోపాటు జెడ్‌పి సిఇఒ బివి సత్యనారాయణ, డిపిఒ టి.వెంకటేశ్వర్రావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ బి.శాంతి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బాధితుల సమస్యలు వింటున్న జెసి సేతుమాధవన్

అనుమతులు లేని విద్యా సంస్థలు బోర్డులను తొలగించాలి : ఎస్ఎఫ్ఐ

జిల్లాలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన విద్యాసంస్థల బోర్డులను విద్యా శాఖాధికారులు తొలగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈమేరకు జెసి సేతు మాధవన్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకటేష్, జె.రవికుమార్ ఆధ్వర్యాన వినతి అందజేశారు. రాజాం మండలంలో ఉన్న అభ్యాస్ పాఠశాలకు ఎటువంటి అనుమతులు లేకపోయినా ఇంటర్నేషనల్ అనే బోర్డు ఏర్పాటు చేశారని, తల్లి తండ్రులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాజాం మండలం లోనే ఉన్న నారాయణ కార్పొరేట్ పాఠశాలలో కూడా ఎటువంటి అనుమతులు లేకుండా ఈ టెక్నో బోర్డు ఏర్పాటు చేసి ఆ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విజయనగరంలోని ఆదిత్య జూనియర్ కళాశాలకు అనుమతులు లేకున్నా కాకినాడ ఆదిత్య అని పెట్టారని తెలిపారు. ఇలా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించాలని కోరారు. వినతినిచ్చినవారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి.రమేష్, ఎస్.సమీరా తదితరులు ఉన్నారు.

బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారం : ఎస్‌పి

బాధితుల సమస్యల పరిష్కారానికి తక్షణ పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఎస్‌పి వకుల్‌జిందాల్ ఆంగీకరించారు. సోమవారం జిల్లాపోలీసు కార్యాలయంలో పిజిఆర్‌సిలో భాగంగా 41 వినతులు స్వీకరించారు. ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు.

మాన్యువల్ కౌన్సిలింగ్ కోసం

ఉపాధ్యాయుల నిరసన దీక్ష

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎస్‌జిటి ఉపాధ్యాయుల బదిలీల్లో మాన్యువల్ కౌన్సిలింగ్ చేపడతామని ప్రభుత్వం ఇచ్చిన హామీనీ అమలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యాన సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. వెబ్ కౌన్సిలింగ్ వద్దని, మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించు కోకపోవడం సరికాదన్నారు. ఉద్యోగి వ్యతిరేక ప్రభుత్వంగా మారొద్దని, తామేమి గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, ఉపాధ్యాయ సంఘాలకు ఇచ్చిన హామీ ప్రకారం మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. మాన్యువల్ కౌన్సిలింగ్ ప్రకటించే వరకు వెబ్ కౌన్సిలింగ్ లో ఉపాధ్యాయులు పాల్గొనేది లేదని తెలిపారు. నిరసన దీక్షలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, డి.రాము, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, జెవిఆర్‌కె ఈశ్వరరావు, రమేష్ చంద్ర పట్నాయక్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.రవీంద్ర నాయుడు, డి.శ్రీనివాసరావు, ఎపిటిఎఫ్ (1938) నాయకులు డి.ఈశ్వరరావు, శ్రీనివాసరావు, ఎస్‌టియు నాయకులు కె.జోగారావు, సూరిబాబు, డి.శ్యామ్, ఎపిటిఎఫ్ 257 నాయకులు కె.శ్రీనివాసరావు, ఆప్టా రాష్ట్ర అధ్యక్షులు గణపతిరావు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరసన దీక్ష చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు

ప్రైవేటు సేవలో తరించడం సరికాదు

షైనింగ్ స్టార్ అవార్డుల ఎంపికలో సామాజిక న్యాయానికి తూట్లు

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాము, వెంకటేష్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

షైనింగ్ స్టార్ అవార్డుల ఎంపికలో ప్రభుత్వం అవలంభించిన విధానం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.రాము, సిహెచ్ వెంకటేష్ అన్నారు. సోమవారం మీడియాతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డు పేరుతో 20వేల రూపాయలు నగదు, సర్టిఫికెట్, అవార్డుతో సత్కరించిందని తెలిపారవు.ప్రతి మండలం నుంచి ఇద్దరు ఒసి, ఇద్దరు బిసి, ఒకరు ఎస్‌సి, ఒకరు ఎస్‌టి ఎంపిక చేసి మండలానికి ఆరుగురుకి చొప్పున అవార్డులు ఇచ్చిందన్నారు. ఎంపికైన ఇంటర్ విద్యార్థులలో 29 మంది ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి ఉంటే 11 మంది మాత్రమే ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి ఉన్నారని తెలిపారు. టెన్త్‌లో ఎంపికచేసిన 158 మందిలో 65 మంది ప్రైవేట్ పాఠశాలల నుండే ఉన్నారని తెలిపారు.ప్రైవేటు, కార్పొరేట్, ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటికీ ఒకే ప్రమాణాలు పాటించడం వలన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా , సిలబస్ పూర్తిగా అవ్వకుండా , అరకొర సౌకర్యాల మధ్య చదువు సాగించి అత్యధిక మార్కులు పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ షైనింగ్ అవార్డులు ఇవ్వకపోవడం వారి కష్టాన్ని విస్మరించడమేనన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ప్రతి మండలంలో ఒసి ఇద్దరు, బిసి ఇద్దరు, ఎస్సీ ఒకరు, ఎస్టీ ఒకరు కి చొప్పున ఎంపిక చేయాలని అన్నారు. 580 మార్కులు వచ్చిన ఒసి కేటగిరి కలిగిన ప్రైవేటు పాఠశాల విద్యార్థిని ఎంపిక చేసి అదే 580 మార్కులు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నప్పటికీ వెనుకబడిన తరగతుల విద్యార్థిని ఎంపిక చేయకపోవడం సామాజిక బాధ్యతను విస్మరించడమేనని అన్నారు. ఇప్పటికైనా ఈ అవార్డులను రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

అంగన్వాడీ పిలుస్తోంది... ప్రీ స్కూళ్లలో చేరండి

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనురాధ

ప్రజాశక్తి-విజయనగరం

మూడేళ్ల వయసుగల పిల్లలంతా ప్రీస్కూళ్లలో (అంగన్వాడీకేంద్రాల్లో) చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ కోరారు. సోమవారం సిపి గుడి 1,2, అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న తల్లులందరితో సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ పిలుస్తోంది అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ మూడేళ్ల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని, పూర్వ ప్రాథమిక విద్య ద్వారా మూడు నుంచి ఐదు ఐదేళ్ల వరకు ఆటపాటలతో కూడిన విద్య అందుతుంని తెలిపారు. మంచి పౌరునిగా తయారై ప్రాథమిక పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో పౌష్టిక ఆహారం కూడా తీసుకోవాలని తద్వారా పిల్లలు శారీరక అభివృద్ధి, భాషాభివృద్ధి సృజనాత్మకత అభివృద్ధి, గణిత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీ, ఆదిలక్ష్మి , ఆయాలు భారతి సంతోషి మరియు తల్లులు పాల్గొన్నారు.

పైడితల్లి హుండీ ఆదాయం రూ.29.38లక్షలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పైడితల్లి అమ్మవారి చదురుగుడి, హుండీలు తెరవగా 75 రోజులకు గాను రూ.29,38,935 ఆదాయం వచ్చింది. బంగారం 020 గ్రాముల 200 మిల్లీ గ్రాములు, వెండి - 541 గ్రాములు, వనంగుడి నగదు రూ.6,92,729 , బంగారం 1గ్రాము 400 మిల్లీ గ్రాములు, వెండి 49 గ్రాములు, అన్నదానం ద్వారా రూ.16012 వచ్చాయి. కార్యనిర్వహణాధికారి బి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది.

అన్ని రంగాల్లో ముందడుగు

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనిత
- విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం

స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్‌ను రాష్ట్ర హోంశాఖామంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత కలెక్టరేట్‌లో సోమవారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని జిల్లా ముఖ్య ప్రణాళికా శాఖ కార్యాలయం వద్ద ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. దీనిని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి నుంచి నిర్వహించిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జెసి ఎస్.సేతు మాధవన్, డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, సిపిఒ పి.బాలాజీ, ఇతర జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ష సందర్భంగా మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ, వికసిత్ భారత్ కు అనుగుణంగా, స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ సాధించేందుకు అన్ని నియోజకవర్గాల్లో యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం అన్ని రంగాల్లో ముందడుగు అని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో జిల్లా, నియోజకవర్గ, మండల, సచివాలయ స్థాయి విజన్ డాక్యుమెంట్లు రూపొందించామని చెప్పారు. రానున్న ఈ ఐదేళ్లలో సాధించే అభివద్ధితోపాటు, 2047 నాటికి సాధించాల్సిన అభివృద్ధిని కూడా ఈ డాక్యుమెంట్లలో పొందుపరిచామన్నారు. ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచడం, ఉద్యోగాలను ఇవ్వడం, మౌలిక వసతులను కల్పించడం, అభివృద్ధి తదితర అంశాలు ఈ యాక్షన్ ప్లాన్‌లో ఉన్నాయని అన్నారు. నియోజకవర్గానికి ఐదుగురు సభ్యుల బృందాన్ని కూడా నియమించామన్నారు. అసమానతలను తొలగించేందుకు పి4 విధానం ఒక మార్గమని అన్నారు. బంగారు కుటుంబాలను ఆదుకొనేందుకు సుమారు 20 లక్షలమంది మార్గదర్శకులను గుర్తించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అనిత తెలిపారు.

విజన్ డాక్యుమెంట్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి అనిత

వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను పునరుద్ధరించాలి

కలెక్టరేట్ వద్ద ఎపిడబ్ల్యుజెఎఫ్ నిరసన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్ట్ చట్టాలు 1995, 1998ను పునరుద్ధరించాలని, వృత్తి ప్రమాణాలను, వేజ్ బోర్డు చట్టాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన తెలిపారు. చట్టాల రద్దు పై కేంద్ర వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.రమేష్ నాయుడు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలు కాపాడేందుకు, వేతనాల చెల్లింపునకు, ఇతర సదుపాయాలకు, వేతన బోర్డుల ఏర్పాటుకు సంబంధించిన 1995, 1998 చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ చట్టాల రద్దు వల్ల జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలకు విఘాతం కలగడంతో పాటు వేతన చెల్లింపులకు సంబంధించిన అంశాలు వస్తావనకు రాకుండా పోతాయన్నారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టులు యాజమాన్యాల నుంచి చట్టబద్ధమైన రక్షణ లేకపోవడంతో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితులన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఉన్న ఈ రెండు చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. మొత్తం మీడియాను ఒకే చట్ట పరిధిలోకి తెచ్చే విధంగా సరికొత్త చట్టాలు రూపొందించాల్సింది పోయి ఉన్న చట్టాలను రద్దు చేయడం సరైనది కాదని అన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.మురళీ, గొర్లెసూరిబాబు, పి.అప్పారావు, శంకర్రావు బి.ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు

కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘాల ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యాన సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, ఐఎఫ్‌టియు నాయకులు అప్పలసూరి, ఎఐఎఫ్‌టియు నాయకులు అప్పలరాజు మాట్లాడారు. ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ప్రాణాల బలిదానం ఫలితంగా వచ్చిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసి దోపిడీదార్లకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. నాలుగేళ్లుగా కార్మికులు పోరాటం చేస్తుంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయబోమని ప్రకటించకపోవడం దారుణమన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనివ్వమని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత మాట్లాడకపోవడం వారి తీరుకు నిదర్శనమన్నారు. మరో వైపు కాంట్రాక్ట్ కార్మికులను తొలగించి బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించకపోతే ఐక్య పోరాటాలు నిర్వహించి కాపాడుకుంటామన్నారు. ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, టివి రమణ, వి.లక్ష్మి, బి.రమణ, బి.సూర్యనారాయణ, ఎం.రమణ, బి.రమణ, సి హెచ్ ముత్యాలు, పెంట రాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ, హరికష్ణవేణి, అసంఘటిత రంగ కార్మికులు నాయకులు బి.గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ ప్రమాద బీమా క్లైమ్ కేసులను

జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించండి

ప్రజాశక్తి-విజయనగరం లీగల్

మోటార్ ప్రమాద బీమా క్లైమ్ కేసులను జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని ఉమ్మడి జిల్లాల ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత సూచించారు. సోమవారం జిల్లా కోర్టు హాలులో ప్రముఖ ఇన్సూరెన్సు కంపెనీలకు సంబంధించిన అధికారులు, పలువురు న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు.మోటారు ప్రమాద బీమా కేసులకు సంబంధించి వచ్చేనెల 7న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కరించాలని సంబంధిత కంపెనీలకు సూచించారు.కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్, ప్రభుత్వ- ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్స్ పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - రామభద్రపురం



మంత్రిని సత్కరిస్తున్న టిడిపి నాయకులు

రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చంనాయుడు అన్నారు. మన్యం జిల్లాలో మంత్రి లోకేష్ పర్యటనకు హాజరవ్వడానికి శ్రీకాకుళం నుంచి మండల కేంద్రం మీదుగా సోమవారం వెళుతూ కొద్దిసేపు విశ్రాంతి నిమిత్తం జాతీయ రహదారి 26 పక్కనున్న గ్లోబల్ వ్యూ ప్రైవేటు పాఠశాల గెస్టు హౌస్ వద్ద ఆయన మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా అన్ని చర్యలూ తీసుకున్నామన్నారు. అన్నదాత సుఖీభవ నిధులు పిఎం కిసాన్ నిధులతో కలిపి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలూ తప్పక అమలు చేస్తామని బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో మంత్రికి పుష్ప గుచ్ఛాలు అందజేసి దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల చిన్నమ్మ తల్లి, సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు వసంతుల సన్యాసినాయుడు, పెదిరెడ్ల మహేష్, చింతల అప్పలనాయుడు, మజ్జి రమేష్, పూడి రామినాయుడు, మూడడ్ల కృష్ణ, కనిమెరక వెంకటి తదితరులు పాల్గొన్నారు.

హరితేజకు ఎంసెట్‌లో 436వ ర్యాంకు

ప్రజాశక్తి- డెంకాడ

హరితేజ

మండలంలోని పినతాడివాడ గ్రామానికి చెందిన మీసాల హరితేజకు ఎంసెట్‌లో స్టేట్‌లో 436వ ర్యాంకు వచ్చింది. జెఇ మెయిన్స్‌లో కూడా 99.8 మార్కులు సాధించాడు. హరితేజ ఒకటివ తరగతి నుంచి 10వ తరగతి వరకు విజయనగరం పోర్ట్ సిటీ స్కూల్లో చదివాడు. పదో తరగతిలో 587మార్కులు సాధించాడు. ఇంటర్మీడియట్ విశాఖపట్నంలో ఉన్న శశి కళాశాలలో చదివి 984 మార్కులు సాధించాడు. తల్లిదండ్రులు రోజువారి కూలీలే. తండ్రి విద్యుత్ శాఖలో రోజువారి కూలీగా పని చేస్తున్నాడు. తల్లి గృహిణి, ఎంసెట్‌లోనూ, జెఇ మెయిన్స్‌లోనూ ర్యాంకులు సాధించడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఘనంగా ఎస్‌టియు ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం 79వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. యూత్ హాస్టల్లో జరిగిన ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కె జోగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఎనలేని పోరాటాలు చేసి సాధించిన చరిత్ర ఎస్‌టియుకు ఉందన్నారు. ఈ సంఘంలో ఉంది ఉపాధ్యాయ లోకం కోసం, ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షణ కోసం పని చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సూరిబాబు, సంఘం నాయకులు పాల్గొన్నారు. ఎస్‌టియు రాష్ట్ర నాయకులు డి శ్యామ్ ఆధ్వర్యంలో ప్రేమ సమాజంలో వృద్ధులకు భోజనాలకు, కూరగాయలకు వితరణ అందజేశారు. కార్యక్రమంలో అప్పారావు, గోవిందరావు, శ్రీనివాసదొర, పాల్గొన్నారు.

ఎంఆర్ ఫార్మసీ కాలేజిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-విజయనగరం

స్థానిక మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. దేశంలోని దాదాపు పది రాష్ట్రాల నుండి 98 మంది అధ్యాపకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రామయ్య మాట్లాడుతూ, పరిశ్రమ, విద్య, పరిశోధన, నాణ్యత ప్రమాణాలు వంటి రంగాలలో నూతన సమాచారాన్ని అందించేందుకు నిపుణులు ఉపన్యాసాలు ఇస్తారని తెలిపారు. డా. జి. రామ్ కుమార్ 'డ్రగ్ డెవలప్మెంట్‌లో గ్రీన్ కెమిస్ట్రీ అనువర్తనలు అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం డాక్టర్ పి.సతీష్ 'డ్రగ్ డిస్కవరీ డిజైన్ లో మెషిన్ లెర్నింగ్' పై విశ్లేషణాత్మక అవగాహన కల్పించారు.

గడ్డిమందు తాగి మహిళ ఆత్మహత్య

రామభద్రపురం: అప్పలరాజుపేట గ్రామానికి చెందిన బెవర సింహాచలం (65) ఆదివారం రాత్రి కడుపునొప్పి బరించలేక ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. వెంటనే స్పందించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు, ఈమె భర్త కొన్నేళ్ల కిందట మరణించగా ఇద్దరు కుమార్తెలకు వివాహాలు కాగా ఈమెకు ఇటీవల కడుపు నొప్పి ఎక్కువగా వస్తుండడంతో ఎన్ని మందులు వాడినా తగ్గక, వైద్యులకు కూడా వ్యాధి అంతు చిక్కక పోవడంతో మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకునేందుకు ఉపక్రమించి గడ్డి మందు తాగినట్లు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలిచగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈమె కుమార్తె సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి

బొబ్బిలి: స్థానిక బెర్రీ పరిశ్రమలో విదుదాఘాతంతో జార్ఖండ్ రాష్ట్ర ధన్‌బాద్ జిల్లా సిబిలిబరి గ్రామానికి చెందిన వర్కర్ మహమ్మద్ దిల్‌దార్ అన్సారీ (25) మృతి చెందాడు. పోలీసులు కథనం ప్రకారం.. అన్సారీ సోమవారం ఉదయం మూడో అంతస్తులో వెల్డింగ్ పని చేస్తుండగా ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్ తగిలింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుని తమ్ముడు మహమ్మద్ సొహైల్ తన అన్నయ్య బెర్రీ కంపెనీలో గత నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

బొబ్బిలి: పట్టణంలోని జ్యూట్‌మిల్లు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందింది. పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం అరసాడకు చెందిన సాల లక్ష్మి (56) కుమార్తె, అల్లుడుతో కలిసి జ్యూట్ మిల్లు పక్కనున్న అపార్ట్మెంట్‌లో నివాసముంటుంది. రోడ్డు పక్క నుంచి సోమవారం నడుచుకుని వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.40 వేలు జరిమానా

రామభద్రపురం: డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ స్థానిక పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో పట్టుబడిన వివిధ ప్రాంతాలకు చెందిన 4 గురుకు సాలూరు మేజిస్ట్రేట్ హర్షవర్ధన్ ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఇటీవల తమ సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టిన వాహన తనిఖీల్లో గరివిడి, కాకినాడ, కోరప కృష్ణాపురం, గడసాం గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడారని, వారిపై కేసు నమోదు చేసి సోమవారం సాలూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా ఇలా తీర్పు ఇచ్చారని చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని తేల్చిచెప్పారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని కోరారు.

రైలు నుంచి జారిపడి విద్యార్థి మృతి

హరీష్ (ఫైల్)

కంటోన్మెంట్: పట్టణంలోని కెఎల్‌పురానికి చెందిన హరీష్ (16) రాజమహేంద్రవరం సమీపంలో రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు సమాచారం ప్రకారం.. హరీష్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి వెళ్లి దర్శనం అనంతరం తిరిగి విజయనగరం వస్తుండగా సోమవారం రాజమండ్రి సమీపంలో ముఖం కడుక్కుందామని రైలులో వాష్ బేషిన్ వద్దకు వెళ్లగా అప్పటికే కింద తడిగా ఉండటంతో కాలు జారి డోరువైపునకు తుళ్లిపడిపోయాడు. అదే సమయంలో వేరే మార్గంలో మరో రైలు రావడంతో హరీష్ ఆ రైలు కింద పడి మృతి చెందాడు. వెంటనే గమనించి కుటుంబ సభ్యులు రైలు చైన్ లాగగా సుమారు రెండు కిలోమీటర్లు దూరం వెళ్లిన తరువాత ఆగింది. అక్కడి నుంచి మృతుని సోదరుడు ఘటనా స్థలానికి చేరుకని తన తమ్ముడును పైకి లేపి మాట్లాడే ప్రయత్నించగా తనకు తాగడానికి నీళ్లు కావాలని హరీష్ అడిగి ఒక బుక్క నీరు తాగినవెంటనే మృతి చెందినట్లు చెబుతున్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదకరంగా విమానాశ్రయ రక్షణ గోడ

◆ వర్షాలకు లే అవుట్ మట్టి పడటమే కారణం ◆ అధికారుల ఆదేశాలలో మట్టిని తొలగిస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థ

ప్రజాశక్తి- భోగాపురం

విమానాశ్రయం నిర్మాణంలో భాగంగా చుట్టూ నిర్మించిన రక్షణ గోడపై వర్షాలకు ఒక ప్రయివేటు రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన మట్టి వచ్చి పడుతుండడంతో జిఎంఆర్ సంస్థతో పాటు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఆ మట్టిని ఆ సంస్థతో తొలగించే పనులు విస్తృతంగా చేపడతున్నారు. గత వారం రోజులు నుంచి ఈ మట్టిని తొలగిస్తున్నారు. విమానాశ్రయం చుట్టూ సుమారు 10 అడుగుల ఎత్తులో రక్షణ గోడ నిర్మించారు. కాని నిషాన కొయ్య సమీపంలో కవులవాడ రెవెన్యూలో రన్‌వే వైపు ఒక ప్రైవేటు సంస్థ లే అవుట్‌ను వేశారు. విమానాశ్రయ పనులు ప్రారంభానికి ముందే ఈ లేఆవుట్ పనులు అప్పట్లో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం నిర్మిస్తున్న విమానాశ్రయ రక్షణ గోడకు ఈ లేఅవుట్ సుమారు 60 అడుగుల ఎత్తులో ఉంది. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో ఈ లేఅవుట్‌కు సంబంధించిన మట్టి కరిగిపోయి నేరుగా రక్షణ గోడ వద్దకు చేరుతోంది. దీంతో పది అడుగులు ఉన్న రక్షణ గోడ సుమారు మట్టితో నిండిపోవడంతో నాలుగు అడుగుల ఎత్తుకు తగ్గిపోయి ప్రమాదకరంగా మారింది.

జెసిబితో మట్టిన తరలిస్తున్న నిర్వాహకులు

రన్‌వేకు ప్రమాదమని ముందే గుర్తించి

ఈ మట్టిని తొలగించకపోతే రక్షణ గోడపై నుంచి ఎవరైనా విమానాశ్రయం లోపలకు వచ్చే ప్రమాదముందని ముందే గుర్తించిన విమాన నిర్మాణ సంస్థ ఈ చర్యలు చేపట్టింది. పది అడుగులు ఎత్తు ఉన్న రక్షణ గోడ వద్దకు మట్టి చేరడంతో అది కాస్తా నాలుగు అడుగులకు తగ్గింది. ప్రస్తుతం కురిసిన తేలికపాటి వర్షాలకే ఇలా అయితే రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడితే పైనున్న మట్టి కరిగిపోయి ఏకంగా రక్షణ గోడ పైనుంచి విమానాశ్రయంల లోపలకు వెళ్ళే ప్రమాదం ఉంది. అందుకు ఈ మట్టిని తొలగించాలని నిర్ణయించారు.

గోడకు దూరంగా లే అవుట్ స్థలాలు

రక్షణ గోడకు ఆనుకొనే ఈ లేఅవుట్ ఉండడంతో భద్రతా పరంగా కొన్ని చర్యలను చేపట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రక్షణ గోడకు సమీపంలో వేసిన లే అవుట్ బిట్లు తొలగించాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఎత్తులో ఉండడంతో ఏమైనా నిర్మాణాలు చేపడితే విమానాలు ఎగిరే సమయంలో ఇబ్బందులతో పాటు భద్రతా పరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కొంత స్థలాన్ని విడిచి పెట్టాల్సి ఉండడంతో వేసిన లేఅవుట్ స్థలాలను సైతం రియల్ ఎస్టేట్ సంస్థ తొలగించుకుంటున్నారు. అంతేకాక ప్రస్తుతం రక్షణ గోడ సమీపంలో ఉన్న మట్టిని భారీ యంత్రాలను పెట్టి బయటకు తరలిస్తున్నారు.

రక్షణ గోడపైకి దూసుకొచ్చిన మట్టి

కోళ్లఫారం మూసివేయాలి

ప్రజాశక్తి- మెంటాడ

బిరసాడవలసలో ప్రజలకు హాని చేసే కోళ్ల ఫారం తక్షణమే మూసివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని, విజయనగరం పౌల్ట్రీ యజమాని సుధాకర్‌రెడ్డి, తన అనుచరులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కోళ్లఫారం మూసి వేయాలని జెసికి వినతి పత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ పౌల్ట్రీ యాజమాని నిర్లక్ష్యం కారణంగా కోళ్ల వ్యర్థాలతో నీరు, గాలి, వ్యవసాయం పంటలు కలుషితమవుతున్నాయన్నారు. ప్రజలకు దుర్వాసన రావడం, ఈగలతో అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఈ కోళ్ల ఫారం వల్ల బిసాడవలసతో పాటు కైలాం, కంటుబుక్తవలస, జయతి, చింతాల వలస, పిట్టాడ, మెంటాడకు చెందిన ప్రజలు ఆందోళన చెందు తున్నారన్నారు. ఎటువంటి అనుమతులూ లేకుండా కోళ్ల ఫారం పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అప్పలనర్సయ్య, డప్పుకళాకారుల సంఘం మండల అధ్యక్షులు దుల్ల సన్యాసిరావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తామరాపల్లి సోములు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవేణి పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి - వేపాడ

యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యం ఉంటారని ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం వేపాడ, వల్లంపూడి సచివాలయం పరిధిలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో యోగా నిర్వహించారు. హై స్కూల్ నుండి వల్లంపూడి సచివాలయం మీదుగా వేపాడ సచివాలయం వరకు యోగా గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ మహేష్, మాజీ సర్పంచ్ గుమ్మడి భారతి, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

బొబ్బిలి: బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో గల అన్ని సచివాలయాలలో సోమవారం యోగాంధ్ర అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. కుమ్మరి వీధి సచివాలయంలో నిర్వహించిన అవగాహనా ర్యాలీలో మునిసిపల్ కమీషనర్ ఎల్.రామలక్ష్మి పాల్గొని మాట్లాడారు. యోగా ఫిట్నెస్ కోసం మాత్రమే కాదు, దాని వల్ల శారీరకంగా, మానసికంగా చాలా లాభాలు ఉన్నాయని అన్నారు. ఈ ర్యాలీలో 14, 18 వార్డుల కౌన్సిలర్లు, ఇంచార్జీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లిమర్ల: యోగాతో ఆరోగ్యం, మానసిక ప్రశాంతత కలుగుతుందని మండల ప్రత్యేకాధికారి జి.మురళీ అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సతివాడ, బొప్పడాం, తమ్మాపురం గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.రామకృష్ణరాజు, ఉప ఎంపిడిఒ శంకర జగన్నాథం, సర్పంచ్ రేవల్ల శ్రీనివాస రావు, ఎంపిటిసి రెడ్డి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి, ఎంపిటిసి, రాష్ట్ర టిడిపి ఎస్‌టి సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. యోగా పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, యోగాను ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని ఎంపిటిసి గౌరు సూచించారు.

చీపురుపల్లి: నిత్య యోగాతోని సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలరని చీపురుపల్లి డిఎల్‌డిఒ హేమసుందర్ అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి మహిళా సంఘాలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మండల పరి పరిషత్ సిబ్బంది, మండల పరిధిలోగల సచివాలయాల సిబ్బందితో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుండి రాలీగా బయలుదేరి స్థానిక మూడు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి నిత్య యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని నినాదాలు చేశారు. అంతకుముందు విజయనగరం నుండి సుజాత అనే ప్రత్యేక యోగ ఉపాధ్యాయిని సీనియర్ సిటిజనులకు యోగా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ త్రినాధ్, తహశీల్దార్ ఎం.రాజారావు, ఇఒపిఆర్‌డి సురేష్, వెలుగు ఎపిఎం నాయుడు, ఉపాధి హామీ ఎపిఒ ఆదిబాబు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆర్‌టిసి డిపో మేనేజర్ కె.రమేష్ తెలిపారు. సోమవారం పట్టణంలోని డిపోలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఉన్న 'మోక్ష యోగా విద్యామందిరం' యోగా గురువు కోటేశ్వరరావుని ఆహ్వానించి అతని ద్వారా యోగా మెలకువలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, గ్యారేజ్, ఆఫీస్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లిమర్ల: ర్యాలీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రామభద్రపురం: యోగాతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని తహశీల్దార్ ఆకుల సులోచనారాణి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఉద్యోగులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు వైద్య సిబ్బంది పాల్గొన్న ఈ ర్యాలీ మండల కాంప్లెక్స్ నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు నిర్వహించి అక్కడ మానహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, నాయకులు వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాజాం: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఒ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జె.రామప్పలనాయుడు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఎంఇఒ దుర్గారావు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడి, ఆశ వర్కర్లు, హెల్త్ సిబ్బంది, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. పరిషత్ కార్యాలయంలో యోగాసనాలు వేసి, అనంతరం బొబ్బిలి సెంటర్ వరకు యోగా అవశ్యకత గురించి ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ జంక్షన్ వద్ద మానవహారం చేశారు.

జాతీయస్థాయి యోగాలో సత్తా

రేగిడి: మండలంలోని పెద్ద లింగాలవలస గ్రామానికి చెందిన రెడ్డి గౌరు నాయుడు ఆలిండియా యోగా కల్చర్ ఫెడరేషన్ కలకత్తాలో ఈ నెల 6 నుంచి 8 వరకు నిర్వహించిన 35వ జాతీయ రైతామిక్ యోగాసనా అండర్ 30-40 యోగాసన ఛాంపియన్ 2025 పురుషుల విభాగం పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. జాతీయ ట్రెడిషనల్ యోగాసన పోటీల్లో మూడువ స్థానంలో ప్రతిభ సాధించి కాంస్య పతకం సాధించారు. నృత్య ప్రదర్శనలో యోగాసనాలు వేయడం పలువురిని ఆకర్షించడంతో ఈ బహుమతులు వచ్చినట్లు నేషనల్ యోగా ప్లేయర్, యోగ మాస్టర్ రెడ్డి గౌరునాయుడు తెలిపారు.. ఈయనకు గ్రామ పెద్దలు, మేధావులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

యోగాసనాలు వేస్తున్న గౌరునాయుడు

బావిని పూడ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

పికె పాలవలస గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి -చీపురుపల్లి

గ్రామకంఠం పరిధిలో గల నీళ్ల బావిని అక్రమంగా పూడ్చివేసి ఆక్రమించుకున్న గ్రామానికి చెందిన రెల్లి వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోవాలని మండలంలోని పికె పాలవలస గ్రామానికి చెందిన పలువురు పెద్దలు గ్రామస్తులు సోమవారం తహశీల్దార్, ఆర్‌డిఒ, ఎంపిడిఒకు వినతి పత్రాలు ఇచ్చి ఫిర్యాదు చేశారు. గత 80 సంవత్సరాలుగా గ్రామకంఠం పరిధిలో వాడుకలో ఉన్న నేల నీటిబావిని గ్రామానికి చెందిన రెల్లి వెంకటేశ్వర్లు ఎటువంటి అనుమతులూ లేకుండా ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామకంఠం అనుసరించి ఉన్న పంచాయతీ కాలువ పైన కూడా అక్రమంగా ప్రహరీ గోడను వెంకటేశ్వర్లు నిర్మించారాని ఆరోపించారు. గతంలో పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలూ తీసుకోకుండా కాలయాపన చేసారని వివరించారు. గ్రామస్తులు గ్రామ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏకమై వెంకటేశ్వర్లుని ఆక్రమణలపై ప్రశ్నించగా తమపై దుర్భాషలాడుతూ కేకలు వేస్తూ మాజీ సర్పంచ్ పై దాడికి పాల్పడ్డారని దీనిపై చీపురుపల్లి పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని తన స్వలాభం కోసం విలాసవంతమైన భవనాలను నిర్మించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రౌతు కామనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీరాములునాయుడు, నాయకులు గడి సన్యాస అప్పలనాయుడు, పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు ఇవ్వరా?

ప్రజాశక్తి - వంగర

ప్రభుత్వం ద్వారా రైతులకు సరఫరా చేయవలసిన వరి విత్తనాలు రైతులకు ఎప్పుడు పంపిణీ చేస్తారో అని రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నుండి మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలకు వరి విత్తనాలు చేరుకొని వారం రోజులు అవుతున్నప్పటికీ పంపిణీ చేయకపోవడంతో రైతులు ఎదురుచూస్తున్నారు. రైతు సేవా కేంద్రాలకు విత్తనాలు వచ్చినా తమకు ఇవ్వరా అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు మాత్రం ఎప్పుడు పంపిణీ చేస్తారో అనే విషయాన్ని రైతులకు తెలియజేయడం లేదు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వివిధ గ్రామాలలో రైతులంతా తమ తమ పొలాలలో దుక్కులు వేయించి వరి నార్లు వేసేందుకు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి వరి విత్తనాలు వచ్చినప్పటికీ పంపిణీ చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా గ్రామాలలో ప్రయివేటు వ్యాపారుల వద్ద రైతులు డబ్బులు ఎక్కువ మొత్తంలో వెచ్చించి విత్తనాలు కొనుక్కుంటున్న పరిస్థితి ఉంది. మరో విషయం ఏంటంటే మండలంలో చాలా గ్రామాలలో ఎక్కువగా సంపద విత్తనాలు రైతులు వినియోగిస్తున్నారు. అయితే ఈ విత్తనాలు ఈ ఏడాది ప్రభుత్వం నుంచి సరఫరా లేనట్లుగా తెలిసింది. అందువల్ల చాలామంది రైతులు ఇదే విత్తనాలను ప్రైవేటు వ్యాపారుల వద్ద కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని ప్రభుత్వం నుంచి వచ్చిన వరి విత్తనాలను వెంటనే రైతులకు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

మరో ఒకటి రెండు రోజుల్లో పంపిణీ చేస్తాం

మండలంలోని అన్ని సచివాలయాల్లో వరి విత్తనాలను పంపిణీకి సిద్ధంగా ఉంచాం. మరో ఒకటి రెండు రోజుల్లో వరి విత్తనాలను రైతులకు అందిస్తాం. రైతులు దళారులను, ప్రయివేటు ఏజెన్సీలను నమ్మి మోసపోవద్దు.

తట్టికోట కన్నబాబు, మండల వ్యవసాయాధికారి, వంగర

డెంకాడ: అవార్డు అందుకుంటున్న భానుప్రకాశ్

విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డు

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని ఉంగరాడమెట్ట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదివిన అలికాన సాయి చరణ్ సైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ మేరకు సోమవారం విజయనగరంలో జరిగిన కార్యక్రమంలో హోంమంత్రి అనిత చేతులు మీదుగా చరణ్ అవార్డును అందుకున్నాడు. దీంతో సాంఘిక సంక్షేమ గురుకుల కోఆర్డినేటర్ ఎస్.రూపావతి, ప్రిన్సిపాల్ పేడాడ శ్రీనివాసరావు చరణ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ అంబేద్కర్ విజయనగరం కలెక్టరేట్‌లో గోల్డ్ మెడల్, రూ.20వేలు బహుమతి, ప్రశంసా పత్రం అందించారన్నారు.

డెంకాడ: మండలంలోని జొన్నాడ జెడ్‌పి స్కూల్‌కు చెందిన పెను మత్స భానుప్రకాశ్ 10వ తరగతిలో 586 మార్కులు సాధించి సైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ అవార్డును విజయనగరంలో రాష్ట్ర హోంమంత్రి అనిత చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ మేరకు భాను ప్రకాశ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అభినందించారు.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
I.A.No 108/2023 in O.S.No 422/2017.

Between:
Sri Kapuganti Venkata Ramana @ Yedukondalu ....Petitioner/Plaintiff.
And:
1. Sri Kanakala Bangarayya,
2. Sri Kanakala Satyanarayana
3. Sri Kanakala Ganesh,
4. Sri Kanakala Nagaraju
.....Respondents/Defendants.
5. Smt Kanakala Bangaramma
6. Smt Chelluri Sanyasamma
7. Smt Meesala Appalanarasamma
8. Smt Bugatha Bhagyam
9. Smt Boni Bangaram
.....Proposed Defendants No 5 to 9.

TO
PROPOSED 6TH DEFENDANT
Smt Chelluri Sanyasamma W/o Ramana, Hindu, aged about 39 Years, residing near Akula Depot, Near Muntaj Hotel, S.Kota, S.Kota Mandal, Vizianagaram District.

Please take notice that the above named Plaintiff instituted the above suit against the Defendants No 1 to 4. While so, the first defendant died and as such, the plaintiff filed the above I.A praying the Honourable Court may be pleased to implead you as 6th Defendant in the aforesaid suit. The aforesaid Honourable Court is pleased to post the said I.A to **16th day of June 2025 at 10.30 A.M.** for your appearance. On that date you to appear in person or through an advocate before the said Honourable Court at 10.30 A.M., failing which the matter will be heard and determined in your absence as exparte as per law.

BODDU SATYANARAYANA,
BODDU KARTHIK,
ADVOCATES, VIZIANAGARAM
Ph: 9492019394.

FACOR ALLOYS LIMITED
CIN L27101AP2004PLCO43252
Regd. Office & Works : Shreeramnagar-535101, Dist. Vizianagaram (A.P.)
PHONE : -91 8952282029, 282038, 282456 FAX : +91 8952 282188 Email: facoralloys@falgroup.in
Corp. Office: Polyplex Building, Tower-B, Ground Floor, B-37, Sector-1, Noida - 201301, India
Phone: +91-120-4206442 ; Email: corpoffice@falgroup.in; Website: www.facoralloys.in

పోస్టల్ బ్యాలెట్ నోటీసు

కంపెనీల చట్టం, 2013 ('చట్టం'), కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) నియమాలు, 2014 ('నియమాలు') మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు బహిర్గత అవసరాలు) నిబంధనలు, 2015 ('సెబీ లిస్టింగ్ నిబంధనలు'), జనరల్ సమావేశాలపై సెక్రటేరియల్ స్టాండర్డ్-2 ('SS-2'), మరియు కాలానుగుణంగా సవరించబడిన (ఏదైనా చట్టబద్ధమైన సవరణ(లు) లేదా సవరణ(లు) లేదా ప్రస్తుతానికి దాని పునః చట్టం(లు)తో సహా) ఇతర వర్తించే చట్టాలు మరియు నిబంధనలలోని సెక్షన్లు 108, 110 మరియు ఇతర వర్తించే నిబంధనలకు అనుగుణంగా మరియు వాటికి అనుగుణంగా నోటీసు ఇవ్వబడింది. రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ ద్వారా అవసరమైన తీర్మానం(లు) ఆమోదించడం ద్వారా పోస్టల్ బ్యాలెట్లో ఉన్న ప్రత్యేక వ్యాపారాన్ని నిర్వహించడానికి ఫేకర్ అల్లాయ్స్ లిమిటెడ్ (ఇకపై 'కంపెనీ' అని పిలుస్తారు) సభ్యులకు నోటీసు ఇవ్వబడింది.

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ('MCA') జారీ చేసిన అన్ని వర్తించే సర్క్యులర్‌లకు అనుగుణంగా, ఇ-ఓటింగ్ ద్వారా సాధారణ సమావేశాలు నిర్వహించడం/పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించడం కోసం కంపెనీ/MAS సర్వీసెస్ (RTA)/ / డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (DPs)లో ఇమెయిల్ చిరునామాలు నమోదు చేసుకున్న సభ్యులందరికీ జూన్ 09, 2025న పోస్టల్ బ్యాలెట్ నోటీసు ఎలక్ట్రానిక్‌గా పంపబడింది. పోస్టల్ బ్యాలెట్ నోటీసు కాపీ www.facoralloys.inలో కూడా అందుబాటులో ఉంది. పోస్టల్ బ్యాలెట్ నోటీసు అందుకోని సభ్యులు ఎవరైనా ఉంటే sachin@falgroup.inలో కంపెనీకి లేదా investor@masserv.comలో RTAకి వ్రాయవచ్చు.

రిమోట్-ఓటింగ్

1. చట్టంలోని సెక్షన్ 108 ప్రకారం, కంపెనీల (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20 మరియు 22 మరియు లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 44తో చదవబడిన దాని ప్రకారం, పైన పేర్కొన్న నోటీసులో పేర్కొన్న ఎజెండాకు సంబంధించి తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి కంపెనీ తన సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందించడానికి సంతోషంగా ఉంది.
2. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందించడానికి నిమగ్నమై ఉంది.
3. "కట్-ఆఫ్ తేదీ" అంటే జూన్ 06, 2025 నాటికి సభ్యుల రిజిస్టర్ / ప్రయోజనకరమైన యజమానులలో పేర్లు కనిపించే సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే ఓటు వేయడానికి అర్హులు.
4. రిమోట్ ఇ-ఓటింగ్ సమయంలో సభ్యులు తమ ఓటు వేయడానికి www.evoting.nsdl.comని సందర్శించవచ్చు. రిమోట్ ఇ-ఓటింగ్ జూన్ 10, 2025 (ఉదయం 9:00 IST)న ప్రారంభమై జూలై 09, 2025 (సాయంత్రం 05:00 IST)న ముగుస్తుంది మరియు ఆ తేదీ దాటి రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదు.
5. సభ్యులు తమ సంబంధిత డిపాజిటరీలైన NSDL మరియు CDSLలలో వరుసగా https://eservices.nsdl.com మరియు బి www.cdslindia.com లలో నమోదు చేసుకోవడం ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాలను కూడా పొందవచ్చు.
6. "రిమోట్ ఇ-ఓటింగ్" ప్రక్రియను న్యాయంగా మరియు పారదర్శకంగా పరిశీలించడానికి ప్రాక్టీసింగ్ కంపెనీ కార్యదర్శి శ్రీ తుముల్ మహేశ్వరిని స్క్రూటినైజర్‌గా నియమించారు.

అవసరమైన మెజారిటీతో తీర్మానాలు ఆమోదించబడితే, జూలై 09, 2025న అంటే రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ చివరి రోజున ఆమోదించబడినట్లు పరిగణించబడుతుంది. రిమోట్ ఇ-ఓటింగ్ ఫలితం జూలై 11, 2025న లేదా అంతకు ముందు ప్రకటించబడుతుంది. ఫలితాలు కంపెనీ వెబ్సైట్ www.facoralloys.inలో కూడా పోస్ట్ చేయబడతాయి మరియు www.bseindia.comలో BSE లిమిటెడ్‌కు కూడా తెలియజేయబడతాయి.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవైనా ప్రశ్నలు ఉంటే, మీరు www.evoting.nsdl.com యొక్క డౌన్‌లోడ్ విభాగంలో అందుబాటులో ఉన్న సహాయం/తరచుగా అడిగే ప్రశ్నలు ("సహాయం/తరచుగా అడిగే ప్రశ్నలు") మరియు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను చూడవచ్చు. ఇ-ఓటింగ్ సౌకర్యంతో సంబంధం ఉన్న ఏవైనా ఫిర్యాదుల కోసం, దయచేసి శ్రీమతి పల్లవి మాత్రే, సీనియర్ మేనేజర్, NSDL, 4వ అంతస్తు, 'A వింగ్, ట్రేడ్ వరల్డ్, కమలా మిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై 400013, ఈ-మెయిల్: evoting@nsdl.com, టోల్ ఫ్రీ నెం: 022 - 4886 7000 / 022 - 2499 7000 ని సంప్రదించండి. సభ్యులు కంపెనీ కార్యదర్శికి sachin@falgroup.in ద్వారా కూడా వ్రాయవచ్చు.

ఫేకర్ అల్లాయ్స్ లిమిటెడ్ కోసం
Sd/- సచిన్ కుమార్ గుప్తా
కంపెనీ కార్యదర్శి మరియు కంప్లైయన్స్ అధికారి

స్థలం: నోయిడా
తేదీ: జూన్ 09, 2025